యాదగిరిగుట్టలో వైభవంగా కల్యాణోత్సవ సేవ

కల్యాణోత్సవ సేవ నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జూలై 4 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ వైభవంగా జరిగింది. గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలు ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతు జరిపారు. ప్రధానాలయంలో సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ వైభవంగా చేపట్టారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు సాగాయి. సుమారు 8వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.19,12,316 ఆదాయం సమకూరిందని అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

యాదగిరిగుట్ట జూన్ ఆదాయం రూ.23.91 కోట్లు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి జూన్ మాసంలో రూ.23,91,09,020 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. ప్రసాద విక్రయాలతో రూ.4,85,71,780, హుండీలతో రూ.3,48,12,940 వచ్చినట్లు తెలిపారు. ఇతర విభాగాలు కలిపి మొత్తం జూన్ నెలలో రూ.23.91 కోట్లు అని పేర్కొన్నారు. 54,213 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారని, 508 బస్సుల ద్వారా 9,56,514 మంది భక్తులను కొండపైకి, కొండ కిందికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. రోజుకు 600 నుంచి వెయ్యి మంది భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించామన్నారు. స్వాతి నక్షత్రం రోజు 5వేల మందితో గిరి ప్రదక్షిణ నిర్వహించామని పేర్కొన్నారు. 4 రోజులపాటు వినాయక నాట్య మండలి సురభి వారితో భక్తి నాటకాలను ప్రదర్శించినట్లు తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన భక్తులకు ప్రతి మంగళవారం ఉదయం 8:30నుంచి 9గంటల వరకు ఉచిత గర్భాలయ దర్శనం కల్పించామని వివరించారు.

స్వర్ణగిరిలో చినజీయర్‌స్వామి పూజలు


స్వర్ణగిరిలో పూజల్లో పాల్గొన్న చినజీయర్‌స్వామి

భువనగిరి కలెక్టరేట్, జూలై 4 : పట్టణంలోని స్వర్ణగిరి ఆలయాన్ని చినజీయర్ స్వామి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. చినజీయర్‌స్వామి స్వర్ణగిరి ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాధ వీధులతోపాటు వాసవీ మాతను దర్శించుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపీకృష్ణ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

చేనేత రుణాలను మాఫీ చేయాలని వినతి

అదనపు డైరెక్టర్ వెంకటేశానికి వినతి పత్రం ఇస్తున్న రాపోలు నర్సింహ

రామన్నపేట, జూలై 4 : చేనేత సహకార సంఘాలు, కార్మికుల వ్యక్తిగత రుణాలను ప్రభుత్వం మాఫీ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహ కోరారు. గురువారం హైదరాబాద్‌లో టెక్స్‌టైల్స్ హ్యాండ్లూమ్స్ అదనపు డైరెక్టర్ వెంకటేశానను కలిసి వినతిపత్రం అందజేశారు. చేనేత మిత్ర, త్రిఫ్ట్ ఫండ్ పథకాలకు సంబంధించిన డబ్బులను కార్మికుల ఖాతాలో జమ చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

ప్రత్యేకాధికారి జైపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపీటీసీలు

సంస్థాన్ నారాయణపురం, జూలై 4 : ఐదేండ్లు ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని మాజీ ఎంపీటీసీలు అన్నారు. పదవీ విరమణ సందర్భంగా గురువారం తాసీల్దార్ కృష్ణయ్య, ప్రత్యేకాధికారి జైపాల్‌రెడ్డి, కార్యాలయ సిబ్బందిని ఎంపీటీసీలు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజునాయక్, దోటి జంగయ్య, దోనూరి శ్రావణి, శివరాత్రి కవిత, ఈసం యాదయ్య, నర్ర నరసింహ, గడ్డం పెంటయ్య, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, కట్టెల భిక్షపతి పాల్గొన్నారు.

సొంత ఖర్చుతో కాలనీలో డ్రైనేజీ..

సొంత ఖర్చుతో డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేసుకుంటున్న కాలనీ వాసులు

ఆలేరు రూరల్, జూలై 4 : మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ద్వారకానగర్‌కు చెందిన ప్రజలు మున్సిపల్ పాలకవర్గ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సొంత డబ్బులతో గురువారం డ్రైనేజీ పైప్‌లైన్ వేసుకున్నారు. ఎన్నిసార్లు చెప్పినా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు పట్టించుకోకపోవడంతో వార్డు ప్రజలు స్వచ్ఛందంగా ఇంటింటికీ డబ్బు సేకరించుకొని సమస్యను పరిష్కరించుకున్నారు. ఈ సంఘటన పట్టణంలో చర్చనీయంగా మారింది.

వర్షం కోసం మైసమ్మకు పూజలు

వర్షం కురువాలని పూజలు నిర్వహిస్తున్న గ్రామ రైతులు

రాజాపేట, జూలై 4 : మండలంలోని పుట్టిగూడెం రైతులు గురువారం మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి వరుణ దేవుడు కరుణించేలా చూడు తల్లి అని వేడుకున్నారు. కార్యక్రమంలో రైతులు రెడ్యానాయక్, భూక్యా లచ్చానాయక్, విట్టల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రాంజీనాయక్, రమేశ్‌నాయక్, నరసింహ, భంగి, హీరాలాల్, చందు, రతన్, మోహన్, అరుణ్, నవీన్, రవినాయక్ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య త్యాగం స్ఫూర్తిదాయకం

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్
- జిల్లా వ్యాప్తంగా కొమురయ్య వర్ధంతి

భువనగిరి కలెక్టరేట్ : తాజీపూర్‌లో దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్

భువనగిరి కలెక్టరేట్, జూలై 4 : తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం ఎంతో స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. కొమురయ్య వర్ధంతిని గురువారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలోని తాజీపూర్‌లో కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేశ్, బీఆర్ఎస్ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె భిక్షపతి, గ్రామ అధ్యక్షుడు మజ్జిగ రాంబాబు, బీరయ్య, నర్సయ్య, శివాజీ, మల్లయ్య, చిరంజీవి, క్రాంతి, అశోక్ పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. పోతాయిగడ్డలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. కురుమ సంఘం నాయకులు సాయిలు, మల్లేశం, యాదగిరి, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

రామన్నపేట (వలిగొండ) : మండల కేంద్రంలో సీపీఎం నాయకులు కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, నాయకులు ముత్యాలు, వెంకటేశం, భిక్షపతి, మల్లేశం, స్వామి, నాగరాజు, యాదయ్య, నర్సింహ, శంకరయ్య పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని మందన పల్లిలో కొమురయ్య విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్, నాయకులు బండ పర్వతాలు, సురేశ్‌గౌడ్, వీరమల్లయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, అశోక్‌గౌడ్, మహేందర్‌గౌడ్, సిద్దులు, కనకయ్య, నర్సయ్య, సుధాకర్, సిద్దేశ్వర్, రమేశ్, కరుణాకర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకుడు చిన్నం బాలరాజు, మున్సిపల్ కౌన్సిలర్ ఏలె నాగరాజు, జీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు నర్సింహ, కురుమ సంఘం మండలాధ్యక్షుడు శ్రీశైలం, చలమందరాజు, రాజేశ్, బాలరాజు, శివశంకర్, వెంకటేశ్, నర్సింహ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో కురుమ సంఘం నాయకులు కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బాల్ద సిద్ధులు, నాయకులు అశోక్, శ్రీశైలం, శ్రీనివాస్, మధు, రవీందర్, నాగరాజు, విఠల్, బాలరాజు, పరశురాములు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన ఆవరణలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి దొడ్డి కొమురయ్య కమిటీ అధ్యక్షుడు సోము రమేశ్‌కురుమ నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘ గౌరవాధ్యక్షుడు జాన సత్యనారాయణ, అధ్యక్షుడు సోమ ముత్యాలు, నాయకులు అశోక్, రాజేశ్వర్, శ్రీశైలం, శివలింగం, నరేందర్, హుస్సేన్, శేఖర్ పాల్గొన్నారు.

ఉన్నత విలువలున్న వారికి ప్రజా గౌరవం : ఆర్డీఓ

రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అధికారులు

చౌటుప్పల్ రూరల్, జూలై 4 : ఉన్నత విలువలు గల వారికి ప్రజాస్వామ్యంలో మంచి గౌరవం దక్కుతుందని ఆర్డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన జడ్పీటీసీ, మండల పరిషత్ కార్యవర్గం వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజా సేవ కొనసాగించాలన్నారు. జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. తాను పదవిలో ఉండగా తనకు సహకరించిన ఎంపీటీసీలు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు జన్మతా రుణపడి ఉంటానన్నారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ విరమణ అధికారానికి మాత్రమేనని, ప్రజాసేవకు కాదని పేర్కొన్నారు. ప్రజా సేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

భబుమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ రమేశ్

లబ్ధిదారుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న బ్యాంక్ చైర్మన్ రమేశ్

భూదాన్ పోచంపల్లి, జూలై 4 : బీమా యోజన పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్ అన్నారు. పట్టణంలోని పోచంపల్లి అర్బన్ బ్యాంకులో ఖాతాదారుడైన వంగూరి కృష్ణ ఇటీవల మృతి చెందాడు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఆయనకు రూ.2లక్షల ఇన్సూరెన్స్ రావడంతో మృతుడి భార్య వనజకు గురువారం చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, సురపల్లి రమేశ్, ఏలె హరిశంకర్, రాపోలు వేణు, కొండమడుగు ఎల్ల స్వామి, కర్నాటి భార్గవి, గుండు కావ్య, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ పాల్గొన్నారు.

మత్స్యాద్రిపై టెండర్లకు 10న బహిరంగ వేలం

రామన్నపేట (వలిగొండ), జూలై 4 : మండలంలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కొండపై గత నెల 28న వాయిదా పడిన టెండర్లకు ఈ నెల 10న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈఓ మోహన్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన కొబ్బరి కాయలు అమ్ముకొనుట, కొబ్బరి చిప్పలు సమకూర్చుకొనుట, తలనీలాల సేకరణ, రేకుల షెడ్డు, వసతి గదుల నిర్వాహణకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని, బహిరంగ వేలంలో పాల్గొనేవారు ఈ నెల 10న మధ్యాహ్నం 12 గంటల్లోపు సీల్డ్ టెండర్లను టెండర్ బాక్స్‌లో వేయాలని ఈఓ సూచించారు.

మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీకి నిధులు మంజూరు

భువనగిరి అర్బన్, జూలై 4 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు డీఈఓ కె.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీకిలకు రూ.50,50,400 మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఆ డబ్బులను ఏజెన్సీల ఖాతాల్లో జమ చేయాలని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

ఆర్డీఓ కార్యాలయం వద్ద గిరిజనుల ధర్నా

చౌటుప్పల్ రూరల్, జూలై 4 : లావణి పట్టా భూములకు కొత్త పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం రాచకొండ తండా గిరిజనులు ధర్నా నిర్వహించారు. తండా పరిధిలోని 273, 192 సర్వే నెంబర్‌లో సాగు చేసుకుని బతుకుతున్న గిరిజనులకు పాస్ పుస్తకాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

నీట్ కౌన్సెలింగ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- జిల్లాలో విద్యా సంస్థల బంద్

భువనగిరి అర్బన్ : పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మోత్కూరు/ భువనగిరి అర్బన్/ఆత్మకూరు(ఎం)/ భూదాన్ పోచంపల్లి/ యాదగిరిగుట్ట/ మోటకొండూరు/ బొమ్మలరామారం/బీబీనగర్, జూలై 4 : కేంద్ర ప్రభుత్వం ఈ నెల 6నుంచి నీట్ కౌన్సెలింగ్ జరిపే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి ఆందోళనలు చేపట్టారు. మోత్కూరులో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, యూత్ కాంగ్రెస్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. ఈ క్రమంలో కౌన్సెలింగ్ నిర్వహించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న మోదీ

భువనగిరి అర్బన్ : ప్రధాన మంత్రి మోదీ దేశంలో విద్యా రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించి విద్యా సంస్థలను బంద్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయికరణ చేసేందుకు నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో ఎన్‌టీఏ విఫలమైందని విమర్శించారు. పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని, నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు(ఎం) మండలంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. వలిగొండ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ జరిగింది. భూదాన్ పోచంపల్లి మండలంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. యాదగిరిగుట్టలో విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. మోటకొండూరు మండలంలో విద్యా సంస్థలను బంద్ చేశారు. బొమ్మలరామారం మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతంగా కొనసాగింది.

తాసీల్దార్ కార్యాలయంలో అవినీతిని అరికట్టాలి : సీపీఐ

సంస్థాన్ నారాయణపురం, జూలై 4 : తాసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ కార్యాలయానికి, డాక్యుమెంట్ రైటర్లకు మధ్య ఉన్న దళారి వ్యవస్థను నివారించాలన్నారు. కార్యాలయంలో పైసా ఇవ్వనిదే ఒక్క పనీ జరుగడం లేదని విమర్శించారు. రైతులను ఇబ్బంది పెడుతున్న సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సర్వే నెం.362లో, చిల్లపురంలోని 314, 322 సర్వే నెంబరల్లో సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని దళితులకు పంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దుబ్బాక భాస్కర్, సంజీవ, అంజయ్య, శంకరయ్య, నర్సింహ, యాదయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన నాయకులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఎంపీటీసీ కర్ణాకర్

తుర్కపల్లి, జూలై 4 : ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను దత్తాయిపల్లి ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్, వాసాలమర్రి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి ప్రసాదం అందించారు. ఎంపీటీసీగా కర్ణాకర్ తన ఐదేండ్ల పదవీ కాలంలో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్‌కు వివరించినట్లు తెలిపారు.

అర్హులైన రైతులందరికీ రైతు భరోసా

- డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, జూలై 4 : అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని జూలూరు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించి రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రూ.50 వేల కోట్లతో మూసీని సుందరీకరణ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని, దాంతో మూసీ పరీవాహక ప్రాంతాలు సస్యశ్యామలంగా మారుతాయని తెలిపారు. సాగు చేస్తున్న రైతులకే రైతు భరోసా ఇవ్వాలనేది సర్కారు లక్ష్యమన్నారు. జిల్లా సహకార అధికారి నాగమణి మాట్లాడుతూ రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. తాను రాకముందే సమావేశం ప్రారంభించారని, తాను చెప్పాల్సిన అంశాలను చెప్పారని అన్నారు. బాధ్యత గల అధికారులే సమయపాలన పాటించకుంటే ఎలా అని రైతులు ప్రశ్నించారు. ఐదు ఎకరాల రైతులకు పెట్టుబడి సాయం అందించాలని, ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే ఇవ్వాలని రైతులు పేర్కొన్నారు అంతకుముందు డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించారు. సమావేశంలో జూలూరు పీఏసీఎస్ చైర్మన్ అందెల లింగంయాదవ్, ఏఓ ఎజాజ్ అలీ ఖాన్, పీఏసీఎస్ సీఈఓ రెబాస్ నర్సింహ, డైరెక్టర్లు కిషన్, శ్రీశైలం, పెంటయ్య, నాయకులు రాఘవరెడ్డి, మల్లారెడ్డి, ఎల్లారెడ్డి, ప్రభాకర్, సుధాకర్‌రెడ్డి, యాదిరెడ్డి, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం

- జిల్లా సహకార అధికారి నాగమణి

రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అధికారులు

బీబీనగర్, జూలై 4 : రైతు భరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తున్నామని జిల్లా సహకార అధికారి నాగమణి అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన పీఏసీఎస్ ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతు భరోసా అమలు తీరుపై రైతుల అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. కొంత మంది రైతులు 10ఎకరాలు, మరికొంత మంది 5ఎకరాల్లోపు, కొంత మంది బోనస్ అమలు చేసి రైతు బంధు ఆపాలని, కొంత మంది ఉచితంగా ఎరువులు అందజేయాలని తెలియజేశారని చెప్పారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, డైరెక్టర్లు వాకిటి సంజీవరెడ్డి, బద్దం అంజిరెడ్డి, పంజాల సత్తయ్య, సురకంటి బాల్‌రెడ్డి, బానోతు మధునాయక్, రైతులు పాల్గొన్నారు.

గ్రామ ప్రత్యేకాధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం

సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాజారాం

ఆత్మకూరు(ఎం), జూలై 4 : గ్రామ ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాజారాం అన్నారు. గురువారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి

యాజమానులతో మాట్లాడుతున్న ఆర్ అండ్ బీ ఏఈ లింగయ్య

చౌటుప్పల్, జూలై 4 : చిన్నకొండూరు రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని ఆర్ అండ్ బీ ఏఈ లింగయ్య అన్నారు. పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డులోని దుకాణాదారులను గురువారం ఆయన కలిశారు. త్వరగా సెట్‌బ్యాక్ కావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే విస్తరణ ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, దుకాణాల యాజమానులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ దగ్ధం

పెద్దిరెడ్డిగూడెంలో దగ్ధమైన ట్రాన్స్‌ఫార్మర్

యాదగిరిగుట్ట, జూలై 4 : మండ